


# ANDHRA PRADESH MOST IMPORTANT

## CURRENT AFFAIRS

### SEPTEMBER (10TH SEP - 12TH SEP)

WWW.VISHNUIAS.COM 8977640939 | 8977900939

# హార్టీకల్చర్ హబ్‌గా ఏపీ



కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కారుమంచి గ్రామంలో సాగు చేసిన డ్రాగన్ పంట

**డ్రై ల్యాండ్ హార్టీకల్చర్ ద్వారా ఉద్యాన పంటల సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం**

- డ్వామా ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 75 వేల ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు ప్రణాళిక
- 63,289 ఎకరాలకు అనుమతులు మంజూరు
- 49,476 ఎకరాల్లో ఇప్పటికే సాగు
- మొక్కలతోపాటు అన్ని ఖర్చులకు వంద శాతం సబ్సిడీ
- మూడేళ్ల సాగు ఖర్చులు
- డ్రాగన్, మామిడి, జామ, అన్నిరకాల పండ్లు, పూల తోటల సాగు
- 2018–19తో పోలిస్తే 5.2 లక్షల ఎకరాల్లో పెరిగిన పండ్ల తోటల సాగు
- పండ్ల తోటల అభివృద్ధికి రూ.750 కోట్లకు పైగా ఉపాధి నిధులు

## ఇక 'లక్ష'ణంగా ఆదాయం!



కర్నూలు జిల్లా ఆస్పరి మండలం కారుమంచి గ్రామానికి చెందిన ఈ రైతు పేరు నర్సిరెడ్డి. ఈయనకు అర ఎకరం పొడి భూమి ఉంది. వర్షాధారంగా పత్తి, మిరప వంటి పంటలు సాగు చేసేవాడు. అన్నీ అనుకూలిస్తే.. ఏటా రూ.15 వేల వరకు ఆదాయం వచ్చేది. వర్షాలు మొహం చాటేస్తే నష్టాలు చవిచూడాల్సి వచ్చేది. 2020 వరకు ఇదే పరిస్థితి. 2021–22లో డ్రైలాండ్ హార్టీకల్చర్ స్కీమ్ కింద డ్రాగన్ ఫ్రూట్ సాగు చేశాడు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం సబ్సిడీ ఇచ్చింది. పొలంలో గుంతలు తవ్వడం నుంచి మొక్కల వరకూ పూర్తిగా ప్రభుత్వమే రూ.1.70 లక్షల ఖర్చు భరించింది. తొలి ఏడాది రూ.22 వేలు, రెండో ఏడాది రూ.55 వేల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది రూ.లక్ష దాటుతుందని నర్సిరెడ్డి చెప్పాడు. ఈ పంట సాగువల్ల ఏటా ఆదాయం పెరుగుతూనే ఉంటుందంటున్నాడు.

సాక్షి ప్రతినిధి కర్నూలు: వర్షాలపై ఆధారపడి అదృష్టాన్ని పరీక్షించుకునే రైతులకు ఏటా కచ్చితమైన ఆదాయం లభించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పొడి భూముల్లో ఉద్యాన పంటలు (డ్రై ల్యాండ్ హార్టీకల్చర్) కార్యక్రమం కింద రైతులకు మొక్కలు నాటే సమయం నుంచి 100 శాతం సబ్సిడీ ఇవ్వడంతోపాటు మూడేళ్లపాటు సాగు ఖర్చులను కూడా ప్రభుత్వమే భరిస్తోంది. దీంతో రాష్ట్రంలో పండ్ల తోటలు సాగు చేసే రైతుల సంఖ్య పెరిగింది. ఈ కార్యక్రమం ద్వారా రైతులు స్థిరంగా లాభాల పంటను పండిస్తూ ఆర్థికంగా బలపడుతున్నారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులను చూసి సంప్రదాయ పంటలు సాగు చేసే పొరుగు రైతులు కూడా పండ్ల తోటల సాగువైపు మళ్లుతున్నారు. సన్న, చిన్నకారు రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వమే దన్నుగా నిలుస్తుండటంతో దేశంలోనే 'హార్టికల్చర్ హబ్'గా ఏపీ అభివృద్ధి చెందుతోంది.

**నాలుగేళ్లలో 2.35 లక్షల ఎకరాల్లో..**

2018–19 వరకూ రాష్ట్రంలో 17,62,240 ఎకరాల్లో పండ్ల తోటలు సాగయ్యేవి. ఆ విస్తీర్ణం ప్రస్తుతం 19,97,467.5 ఎకరాలకు సాగు పెరిగింది. అంటే నాలుగేళ్లలో రికార్డు స్థాయిలో 2,35,227.5 ఎకరాల్లో పండ్ల తోటల సాగు పెరిగింది. 2018–19లో 1,76,43,797 టన్నుల పండ్ల దిగుబడులు రాగా.. ప్రస్తుతం 2,03,70,557 టన్నులకు పెరిగింది. అంటే 27,26,760 టన్నుల దిగుబడి పెరిగింది. పండ్ల తోటలతో పాటు పూలు, కూరగాయలు కలిపి మొత్తం రాష్ట్రంలో 47.02 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. వీటిద్వారా 3.63 కోట్ల టన్నుల దిగుబడులు వస్తున్నాయి. ప్రస్తుత ఏడాది 2023–24లో రికార్డు స్థాయిలో 75 వేల ఎకరాల్లో పండ్ల తోటలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 100 శాతం సబ్సిడీతో పండ్ల తోటల అభివృద్ధికి అవకాశం కల్పిస్తోంది. సాధారణంగా పండ్ల తోటల సాగు, అభివృద్ధి మోతుబరి రైతులు మాత్రమే చేసేవారు. ఉపాధి హామీ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు ఇస్తుండటంతో సన్న, చిన్నకారు రైతులు కూడా పండ్ల తోటలను సాగు చేయగలుగుతున్నారు.

**ఆ రెండు జిల్లాలపై ప్రత్యేక దృష్టి**

పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో గిరిజనులు ఎక్కువగా ఉన్నా

# సహజ ప్రసవాలకు 'సీ-సేఫ్'

## సిజేరియన్ ప్రసవాల తగ్గింపే లక్ష్యంగా రాష్ట్ర వైద్యశాఖ ప్రత్యేక చర్యలు

| అనవసర సిజేరియన్ ప్రసవాల నియంత్రణకు కార్యాచరణ | యూకేకు చెందిన బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం, యునిసెఫ్ సహకారంతో రూపకల్పన |
|---|---|

**త్వరలో ఎంపిక చేసిన 6 ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బందికి శిక్షణ**



### అనవసర కోతల నియంత్రణ

యూకేకు చెందిన బర్మింగ్‌హామ్ విశ్వవిద్యాలయం, యునిసెఫ్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్ర వైద్య శాఖ సీ-సేఫ్‌ను నిర్వహించనుంది. ప్రభుత్వాస్పత్రుల్లో అనవసర కోత కాన్పులను సాధ్యమైనంత వరకూ నియంత్రించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని చేపట్టబోతున్నారు. ప్రస్తుతం ఆస్పత్రుల్లో సిజేరియన్‌లను ఎలాంటి పరిస్థితుల్లో నిర్వహించాలి అనే దానిపై ప్రోటోకాల్స్‌ను రూపొందిస్తున్నారు. ప్రస్తుతం మన ఆస్పత్రుల్లో అసిస్టెడ్ డెలివరీ ప్రక్రియలను అంతగా వినియోగించడం లేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో ఎంపిక చేసిన ఆరు ఆస్పత్రుల్లో గైనిక్ వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. వ్యాక్యూమ్, ఇతర పరికరాలను ఉపయోగించి సాధారణ ప్రసవాల్ని చేసేలా అసిస్టెడ్ డెలివరీ ప్రక్రియలో నైపుణ్యాలు పెంచనున్నారు. సిజేరియన్ తప్పనిసరి అయిన పరిస్థితుల్లో సురక్షితంగా సర్జరీల నిర్వహణపై మరింత అవగాహన పెంచనున్నారు. రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, తెనాలి, అనకాపల్లి, ఆదోని ఆస్పత్రులను సీ-సేఫ్ కోసం ఎంపిక చేసినట్టు యునిసెఫ్ ప్రతినిధి డాక్టర్ నాగేంద్ర తెలిపారు. ప్రోటోకాల్స్ రూపకల్పన త్వరలో పూర్తి అవుతుందన్నారు.

**సాక్షి, అమరావతి:** రాష్ట్రంలో సిజేరియన్ ప్రసవాలను తగ్గించి.. సహజ ప్రసవాలను పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. ఇందులో భాగంగా వైద్య, ఆరోగ్య శాఖ ఇప్పటికే పలు ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇదే క్రమంలో 'సీ-సేఫ్' అనే మరో కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మార్గదర్శకాల ప్రకారం మొత్తం ప్రసవాల్లో సిజేరియన్‌లు 10 నుంచి 15 శాతానికి మించకూడదు. అయితే, రాష్ట్రంలో మొత్తం ప్రసవాల్లో 45 శాతం సిజేరియన్‌లు ఉంటున్నాయి. ప్రైవేట్ ఆస్పత్రుల్లో 50 శాతానికిపైగా, ప్రభుత్వాస్పత్రుల్లో 32 శాతం మేర ఈ తరహా కాన్పులు ఉంటున్నాయి. దీంతో ప్రభుత్వాస్పత్రుల్లో కోత కాన్పుల నియంత్రణకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టారు. కాగా, సీ-సేఫ్‌ను త్వరలో ప్రారంభించనున్నారు.

**నర్సులకు మిడ్‌వైఫరీ శిక్షణ పూర్తి**

సహజ ప్రసవాలను పెంపొందించే చర్యల్లో భాగంగా ప్రభుత్వాస్పత్రుల్లోని నర్సులకు 'నర్స్ ప్రాక్టీషనర్ ఇన్ మిడ్‌వైఫరీ (ఎన్‌పీఎం)' కోర్సును గత ఏడాది ప్రారంభించారు. బ్యాచ్‌కు 30 మంది చొప్పున రెండు బ్యాచ్‌లుగా గుంటూరు, తిరుపతిలలో 18 నెలల శిక్షణ ఇచ్చారు. గర్భధారణ జరిగినప్పటి నుంచి మహిళకు అవసరమైన వైద్య సహాయం, గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నవజాత శిశువుకు అందించాల్సిన సేవలు, హైరిస్క్‌లో ఉన్న గర్భిణులను ఏ విధంగా గుర్తించాలి వంటి పలు రకాల అంశాలపై నర్సులకు శిక్షణ ఇచ్చారు. శిక్షణ అనంతరం వీరికి నర్సింగ్ బోర్డ్‌లో పరీక్ష నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారు. త్వరలో వీరిని రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ప్రసవాలు జరిగే 10 ఆస్పత్రుల్లో నియమించనున్నారు.

### మహిళల ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట

మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే మాతృ మరణాల కట్టడికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. ఫలితంగా గతంతో పోలిస్తే మరణాలు తగ్గాయి. అదే విధంగా అనవసర సిజేరియన్ కాన్పుల నియంత్రణపై దృష్టి సారించాం. ఈ క్రమంలోనే సీ-సేఫ్‌కు ప్రణాళిక రచించాం. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్‌లను నియంత్రించడానికి చర్యలు తీసుకుంటున్నాం.

– జె.నివాస్, కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ

# పక్కాగా.. పారదర్శకంగా ఈ-క్రాప్

### రాష్ట్రమంతటా జోరందుకున్న పంటల నమోదు

- జియో ఫెన్సింగ్ ఆధారంగా నమోదు చేస్తున్న ఆర్బీకేల సిబ్బంది.. క్షేత్రస్థాయి పరిశీలనతో ఈ-కేవైసీ నమోదు
- ప్రతి రైతుకు భౌతిక, డిజిటల్ రసీదులు
- ఈ నెల 25 నాటికి పూర్తిచేసి.. 30న తుది జాబితాల ప్రదర్శన
- ఈ-క్రాప్ ప్రామాణికంగానే సంక్షేమ ఫలాలు అందజేత



**సాక్షి, అమరావతి:** ఖరీఫ్ సీజన్‌లో ఈ-పంట (ఎలక్ట్రానిక్ క్రాప్) నమోదును వ్యవసాయ శాఖ వేగవంతం చేసింది. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఒడిదుడుకుల మధ్య ఖరీఫ్ సాగవుతుండగా.. సాగైన ప్రతి పంటను నమోదు చేసేలా వ్యవసాయ శాఖ చర్యలు చేపట్టింది. సంక్షేమ ఫలాలు ఈ-క్రాప్ నమోదే ప్రామాణికం కావడంతో పకడ్బందీగా ఈ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గత సీజన్ మాదిరిగానే పంటల నమోదుతోపాటు నూరు శాతం ఈకేవైసీ నమోదే లక్ష్యంగా ముందుకెళ్తోంది.

**78 లక్షల ఎకరాల్లో ఖరీఫ్**

ఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయ, ఉద్యాన పంటల సాగు లక్ష్యం 1.10 కోట్ల ఎకరాలు కాగా.. ఇప్పటివరకు 78 లక్షల ఎకరాల్లో

మిగతా 14వ పేజీలో ▶

### డూప్లికేషన్‌కు తావులేకుండా..

డూప్లికేషన్‌కు తావు లేకుండా ఈ-ఫిష్ డేటాతో జోడించారు. ఈ-క్రాప్‌తో పాటు ఈ-కేవైసీ (వేలి ముద్రల) నమోదు ప్రక్రియ పూర్తి కాగానే ప్రతీ రైతుకు భౌతికంగా రసీదు అందజేస్తున్నారు. ఈ క్రాప్ ప్రక్రియ పూర్తయిన తర్వాత 10 శాతం ఎంఏవోలు-తహసీల్దార్లు, 5 శాతం జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు, 3 శాతం సబ్ కలెక్టర్లు, 2 శాతం జాయింట్ కలెక్టర్లు, 1 శాతం చొప్పున కలెక్టర్ ర్యాండమ్ చెక్ చేస్తున్నారు.

# పక్కాగా.. పారదర్శకంగా ఈ-క్రాప్

▶ మొదటి పేజీ తరువాయి

సాగయ్యాయి. ప్రధానంగా 38.36 లక్షల ఎకరాల్లో వరి సాగవ్వాల్సి ఉండగా.. ఇప్పటివరకు 29.48 లక్షల ఎకరాల్లో సాగైంది. ఇతర పంటల విషయానికి వస్తే.. 2.56 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, 3.30 లక్షల ఎకరాల్లో కందులు, 7.19 లక్షల ఎకరాల్లో వేరుశనగ, సుమారు లక్ష ఎకరాల చొప్పున ఆముదం, చెరకు పంటలు సాగయ్యాయి. ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక కింద 80 శాతం సబ్సిడీపై విత్తన సరఫరాతోపాటు సెప్టెంబర్‌లో ఆశాజనకంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ సాగు లక్ష్యం దిశగా వెళ్తోంది. ఈ నేపథ్యంలో ఖరీఫ్‌లో సాగైన పంటల నమోదుపై వ్యవసాయ శాఖ దృష్టి సారించింది. వెబ్‌ల్యాండ్, సీసీఆర్సీ డేటా నమోదుతో పాటు తొలిసారి జియో ఫెన్సింగ్ ఆధారంగా జూలైలో ఈ-క్రాప్ నమోదుకు శ్రీకారం చుట్టారు. తొలుత తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో నమోదు చేపట్టగా, ఆ తర్వాత మిగిలిన జిల్లాల్లో శ్రీకారం చుట్టారు.

## నమోదులో అగ్రస్థానంలో కర్నూలు

ఖరీఫ్ సీజన్‌లో ఇప్పటివరకు 78 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగవగా.. 46.50 లక్షల ఎకరాల్లో సాగైన పంటల వివరాలను నమోదు చేశారు. 84.98 లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంటలు లక్ష్యం కాగా.. 55.95 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇప్పటికే 31.50 లక్షల ఎకరాల్లో సాగైన పంటల వివరాలను నమోదు చేశారు. 22 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగవ్వాల్సి ఉండగా.. 21 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఇప్పటికే 15 లక్షల ఎకరాల్లో పంటల వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేశారు. 17.53 లక్షల ఎకరాల్లో వరి, 5.52 లక్షల ఎకరాల్లో పత్తి, 3.53 లక్షల ఎకరాల్లో మామిడి, 2.86 లక్షల ఎకరాల్లో వేరుశనగ, 2.10 లక్షల ఎకరాల్లో కంది, 2.13 లక్షల ఎకరాల్లో మిరప, 1.60 లక్షల ఎకరాల్లో మొక్క జొన్న, 1.50 లక్షల ఎకరాల్లో జీడిమామిడి, 1.35 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్, 1.29 లక్షల ఎకరాల్లో బత్తాయి, 99 వేల ఎకరాల్లో కొబ్బరి, 75 వేల ఎకరాల్లో ఆముదం, 61 వేల ఎకరాల్లో అరటి, 52 వేల ఎకరాల్లో నిమ్మ, 46 వేల ఎకరాల్లో టమోటా పంటలు నమోదు చేశారు. జిల్లాల వారీగా చూస్తే కర్నూలు, అనంతపురం, శ్రీకాకుళం జిల్లాలు నూరు శాతం నమోదుతో మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి.

### జియో ఫెన్సింగ్ ద్వారా హద్దులు నిర్ధారించి..

నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్ఐసీ) సౌజన్యంతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన యాప్‌లో ఆధార్, వెబ్, జాతీయ చెల్లింపుల సహకార సంస్థ (ఎన్‌పీసీఐ), ఆధార్‌తో లింక్ అయిన బ్యాంక్ ఖాతా వివరాలు, ఫోన్ నంబర్, సీసీఆర్సీ కార్డు వివరాలను నమోదు చేస్తున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత జియో ఫెన్సింగ్ ద్వారా సరిహద్దులు నిర్ధారించి, రైతు ఫోటోను ఆర్బీకే సిబ్బంది అప్‌లోడ్ చేస్తున్నారు. గిరి భూమి వెబ్‌సైట్‌లో నమోదైన వివరాల ఆధారంగా అటవీ భూముల్లో ఆర్ఓఎఫ్ఆర్ పట్టాదారులు సాగు చేస్తున్న పంటల వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేస్తున్నారు. మరోవైపు పంటసాగు హక్కు పత్రం (సీసీఆర్సీ) కలిగిన రైతులతో పాటు సీసీఆర్సీ కార్డుల్లేని రైతుల వివరాలను నమోదు చేస్తున్నారు. ఖాళీగా ఉంటే నో క్రాప్ జోన్ అని, ఆక్వా సాగవుతుంటే ఆక్వాకల్చర్ అని, వ్యవసాయేతర అవసరాలకు వినియోగిస్తుంటే నాన్ అగ్రిల్యాండ్ యూజ్ అని నమోదు చేసి లాక్ చేస్తున్నారు.

### 30 నాటికి తుది జాబితాలు




ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 25 నాటికి పూర్తి చేసి సామాజిక తనిఖీ కోసం ఆర్బీకేల్లో ఈ-పంట జాబితాలను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అభ్యంతరాల పరిశీలన తర్వాత సెప్టెంబర్ 30న ఆర్బీకేల్లో తుది జాబితాలను ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం

– చేవూరు హరికిరణ్, స్పెషల్ కమిషనర్, వ్యవసాయ శాఖ

# తిరుపతిలో 'స్కిల్ యూనివర్సిటీ'

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి వెల్లడి



సాక్షి, అమరావతి: తిరుపతిలో నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని(స్కిల్ యూనివర్సిటీ) ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి వెల్లడించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణపై సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. విద్యార్థులు, యువతకు వివిధ రంగాల్లోని పరిశ్రమలు, సంస్థల ద్వారా నైపుణ్య శిక్షణ అందించి పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒకటి చొప్పున 26 నైపుణ్య శిక్షణ కాలేజీలు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు గిరిజన ప్రాంతాలు సహా మొత్తం 192 చోట్ల ఐటీఐలు, పాలిటెక్నిక్ కాలేజీలు, ప్రభుత్వ డిగ్రీ కాలేజీలు, న్యాక్ కేంద్రాల అనుసంధానంతో స్కిల్ హబ్‌లు, 55 ప్రాంతాల్లో స్కిల్ స్పోక్స్ ఏర్పాటు ద్వారా ఇప్పటికే వివిధ రకాల నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సీఎస్ తెలిపారు. జర్మన్ భాషలో నైపుణ్య శిక్షణ పొందిన నర్సింగ్ విద్యార్థినులు త్వరలో జర్మనీకి వెళ్లనున్నారని చెప్పారు. నైపుణ్య శిక్షణాభివృద్ధి సంస్థ, సెర్ప్ ఆధ్వర్యంలోని టెక్నికల్ ట్రైనింగ్ డెవలప్‌మెంట్ కేంద్రాల ద్వారా మరిన్ని శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు.

## 9వ తరగతి నుంచే వృత్తి నైపుణ్యాభివృద్ధి

9వ తరగతి నుంచి పీజీ విద్యార్థుల వరకు ఫార్మల్ ఎడ్యుకేషన్‌తో పాటు వృత్తి నైపుణ్యాన్ని కూడా అభివృద్ధి చేసేందుకు వీలుగా మూసాయిదా విధానాన్ని రూపొందించాలని అధికారులను సీఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. దీని ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. సోమవారం సచివాలయంలో పాఠశాల, ఉన్నత, కళాశాల విద్యా శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని బయటకు రాగానే జీవనోపాధి పొందేలా వారిని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. స్కూళ్లు, కాలేజీల్లో పెరిగిన విద్యార్థుల శాతాన్ని సీఎస్ సమీక్షించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కరిక్యులం అమలుకు అర్హులైన టీచర్ల భర్తీని డిసెంబర్‌కల్లా పూర్తి చేయాలని సూచించారు. కాగా, రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న రామాయపట్నం, మచిలీపట్నం, కాకినాడ గేట్ వే, మూలపేట ఓడరేవులతో పాటు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనులపై సోమవారం సీఎస్ జవహర్‌రెడ్డి ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. పనుల ప్రగతితో పాటు భూసేకరణ, పలు పెండింగ్ క్లియరెన్స్‌లపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# రూ.433 కోట్లతో పారిశ్రామిక పార్కుల ఆధునికీకరణ

**ఇప్పటికే 14 పారిశ్రామిక పార్కుల్లో రూ.116 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం**

- మరో 22 పార్కుల్లో రూ.317 కోట్లతో మౌలికవసతుల అభివృద్ధికి ప్రణాళిక
- 998.17 ఎకరాల్లో మౌలిక వసతులు అభివృద్ధి
- కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- వెల్లడించిన ఏపీఐఐసీ వీసీ, ఎండీ ప్రవీణ్‌కుమార్



**సాక్షి, అమరావతి:** మారుతున్న సాంకేతిక పరిజ్ఞానం, పునరుత్పాదక ఇంధన వనరులను వినియోగించుకునే విధంగా రాష్ట్రంలోని పారిశ్రామిక పార్కుల్లో మౌలిక వసతులను రాష్ట్ర ప్రభుత్వం ఆధునికీకరిస్తోంది. తొలిదశలో 14 పారిశ్రామిక పార్కుల్లో మౌలికవసతుల ఆధునికీకరణ పనులను ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం మలిదశలో మరో 22 పార్కుల్లో పనులు చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 36 పారిశ్రామిక పార్కులను ఆధునికీకరిస్తున్నామని, ఇందుకోసం సుమారు రూ.433 కోట్లు వ్యయం చేస్తామని ఏపీఐఐసీ వీసీ, ఎండీ ప్రవీణ్‌కుమార్ 'సాక్షి'కి వివరించారు.



ప్రవీణ్‌కుమార్

పారిశ్రామిక పార్కుల్లోని రహదారులు, వర్షపునీరు వెళ్లే కాలువలు, మురుగునీరు, వ్యర్థాలను శుద్ధిచేసే కామన్ ఎఫ్లుయంట్ ట్రీట్‌మెంట్, వీధిదీపాలు, ఉమ్మడి పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి కేంద్రాలు, ఆవిరి–పారిశ్రామిక వాయువుల ఉమ్మడి ఉత్పత్తి కేంద్రాలను ఆధునికీకరించనున్నారు. ఇప్పటికే రూ.116 కోట్లతో 14 పారిశ్రామిక పార్కుల్లో మౌలిక వసతుల కల్పన పనులు ప్రారంభంకాగా, రూ.317 కోట్లతో మరో 22 పార్కులను అభివృద్ధి చేయడానికి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

# ఇప్పటికే 8 పారిశ్రామిక పార్కుల్లో పనులు పూర్తి

తొలిదశలో రూ.116 కోట్లతో 14 పారిశ్రామిక పార్కుల్లో ఆధునికీకరణ పనులు చేపట్టగా.. రూ.62 కోట్లతో ఎనిమిది పారిశ్రామిక పార్కుల్లో పనులు పూర్తయ్యాయని చెప్పారు. ఆరు పార్కుల్లో పనులు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. హిందుపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్, మచిలీపట్నం జ్యూవెలరీ పార్కు, గుంటూరు ఆటోనగర్ పార్కుల పనులు రూ.22 కోట్లతో జరుగుతున్నాయని, ఇవి సెప్టెంబర్ నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నామని చెప్పారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల పారిశ్రామిక పార్కు, తణుకు, అచ్యుతాపురంలో నాన్ సెజ్ ఏరియాలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి రూ.32 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచామన్నారు. తొలిదశలో వ్యయం చేస్తున్న రూ.116 కోట్లలో కేంద్రం రూ.74 కోట్లు ఇస్తుంటే రాష్ట్రం రూ.42 కోట్లు వ్యయం చేస్తోందన్నారు. రెండోదశలో పనులు చేపడుతున్న 22 పారిశ్రామిక పార్కుల్లో మొత్తం 998.17 ఎకరాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 15 పారిశ్రామిక పార్కులున్నాయని, ఏడు ఎఫ్ఎఫ్సీలను అభివృద్ధి చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. రెండోదశ పనులకు వ్యయమయ్యే రూ.317 కోట్లలో కేంద్రం రూ.195 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.85 కోట్లు వెచ్చించనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిపాదనలను కేంద్రానికి పంపామని, ఆమోదం రాగానే పనులు మొదలు పెడతామని పేర్కొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష మార్గదర్శకాలు విడుదల

- ఈ నెల 30 నుంచి నెలరోజులు అమలు

**సాక్షి, అమరావతి:** వైద్యరంగంలో ఫ్యామిలీ డాక్టర్ వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా ప్రజలకు గ్రామీణ స్థాయిలోనే వైద్యుల సంరక్షణను అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట మరో కార్యక్రమం ప్రారంభించనుంది. ఈ కార్యక్రమం కింద ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, వాటిని పరిష్కరించనుంది. నెలరోజులు నిర్వహించనున్న ఈ కార్యక్రమం మార్గదర్శకాలను వైద్య, ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు జారీచేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రతి ఒక్కరి ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని తీర్చడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించినట్టు పేర్కొన్నారు. అదేవిధంగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం సేవలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు ఆరోగ్యశ్రీ సిటిజెన్ యాప్‌ను స్మార్ట్ ఫోన్‌లో వినియోగించుకునే విధానం.. తదితర అంశాలపై డ్రైవ్ నిర్వహించనున్నారు. వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌లో పనిచేసే కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో), ఏఎన్‌ఎంలు ఇంటింటి సర్వేలో ప్రజలను స్క్రీనింగ్ చేసి సమస్య ఉన్న వారిని గుర్తిస్తారు. ఇలా గుర్తించినవారికి గ్రామాలు, పట్టణాల్లో నిర్వహించే హెల్త్ క్యాంపుల్లో డాక్టర్ల ద్వారా ఉచిత వైద్యంతో పాటు మందులు అందిస్తారు. మెరుగైన వైద్యం అవసరం ఉన్న వారిని సమీపంలోని ఆస్పత్రులకు తరలిస్తారు. హెల్త్ క్యాంప్ ఏర్పాటుకు 15 రోజుల ముందు నుంచి పట్టణం/గ్రామంలో క్యాంపెయిన్ ప్రారంభిస్తారు. అదేవిధంగా సీహెచ్‌వో, ఏఎన్‌ఎంలు ఇంటింటి సర్వే నిర్వహిస్తారు.

# 'క్వీన్' కోకో...

**యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ నెగ్గిన అమెరికా టీనేజర్ కోకో గాఫ్**

ఫైనల్లో సబలెంకాపై విజయం • కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్ కైవసం

• రూ. 24 కోట్ల 90 లక్షల ప్రైజ్‌మనీ సొంతం




**న్యూయార్క్:** అందరి అంచనాలను తారుమారు చేస్తూ అమెరికా టీనేజర్ కోకో గాఫ్ యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ మహిళల సింగిల్స్ చాంపియన్‌గా అవతరించింది. భారత కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఫైనల్లో ఆరో సీడ్ కోకో గాఫ్ 2–6, 6–3, 6–2తో రెండో సీడ్, ఈ ఏడాది ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేత సబలెంకా (బెలారస్)పై విజయం సాధించింది. గత ఏడాది ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్ చేరి రన్నరప్‌తో సరిపెట్టుకున్న 19 ఏళ్ల కోకో గాఫ్ సొంతగడ్డ తన గ్రాండ్‌స్లామ్ కలను నెరవేర్చుకుంది. 2 గంటల 6 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో కోకో తొలి సెట్‌ను కోల్పోయినా ఆందోళన చెందలేదు. 23 వేల మంది ప్రేక్షకులతో 'హౌస్‌ఫుల్' అయిన స్టేడియంలో కోకో తన అనవసర తప్పిదాలను తగ్గించుకుంది. ర్యాలీలకు సూపర్ ఫినిష్ ఇస్తూ పాయింట్లు గెలిచి సబలెంకాపై ఒత్తిడి పెంచింది. నాలుగో గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసి తన సర్వీస్‌ను నిలబెట్టుకొని కోకో గాఫ్ 4–1తో ఆధిక్యంలోకి వెళ్లింది. అదే జోరులో రెండో సెట్‌ను దక్కించుకొని మ్యాచ్‌లో నిలిచింది. నిర్ణాయక మూడో సెట్‌లోనూ కోకో తన దూకుడు కొనసాగించింది. తొలి గేమ్‌లో, మూడో గేమ్‌లో సబలెంకా సర్వీస్‌లను బ్రేక్ చేసి తన సర్వీస్‌లను కాపాడుకున్న కోకో 4–0తో ఆధిక్యంలోకి వచ్చింది. అయితే ఐదో గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకొని ఆరో గేమ్‌లో కోకో సర్వీస్‌ను బ్రేక్ చేసిన సబలెంకా ఈ ఆధిక్యాన్ని 4–2కి తగ్గించింది. అయితే ఏడో గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను బ్రేక్ చేసి 5–2తో ముందంజ వేసిన కోకో ఎనిమిదో గేమ్‌లో అద్భుతమైన బ్యాక్‌హాండ్ విన్నర్ షాట్‌తో విజయాన్ని ఖాయం చేసుకుంది. విజేత కోకో గాఫ్‌కు 30 లక్షల డాలర్లు (రూ. 24 కోట్ల 90 లక్షలు), రన్నరప్ సబలెంకాకు 15 లక్షల డాలర్లు (రూ. 12 కోట్ల 45 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.



**ఫైనల్ గణాంకాలు**

| కోకో గాఫ్ | | సబలెంకా |
|---|---|---|
| 2 | ఏస్‌లు | 4 |
| 5 | డబుల్ ఫాల్ట్‌లు | 6 |
| 7/10 | నెట్ పాయింట్లు | 13/21 |
| 5/9 | బ్రేక్ పాయింట్లు | 4/10 |
| 13 | విన్నర్స్ | 25 |
| 19 | అనవసర తప్పిదాలు | 46 |
| 83 | మొత్తం పాయింట్లు | 74 |



## ప్రజ్ఞానందకు మూడో స్థానం

ప్రతిష్టాత్మక టాటా స్టీల్ చెస్ ఓపెన్ బ్లిట్జ్ టైటిల్‌ను అలెగ్జాండర్ గ్రిషుక్ (రష్యా) గెలుచుకున్నాడు. కోల్‌కతాలో శనివారం ముగిసిన ఈ టోర్నీలో 12 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచాడు. రెండు సార్లు వరల్డ్ బ్లిట్జ్ చాంపియన్ అయిన గ్రిషుక్ ఈ టోర్నీలోనూ సత్తా చాటాడు. మొత్తం టోర్నీలో అతను ఒకే ఒక రౌండ్‌లో ఓడాడు. ఉజ్బెకిస్తాన్‌కు చెందిన అబ్దుసత్తరోవ్ రెండో స్థానం (11 పాయింట్లు) సాధించగా...భారత టీనేజ్ సంచలనం ఆర్.ప్రజ్ఞానంద (11)కు మూడో స్థానం దక్కింది. ఇతర భారత ఆటగాళ్లలో అర్జున్ ఇరిగేశి (4వ), పెంటేల హరికృష్ణ (6వ), విదిత్ గుజరాతీ (7వ), డి.గుకేశ్ (8వ) టాప్–10లో ముగించారు. నాలుగు రౌండ్‌లలో వరుసగా ఓటమి లేకుండా నిలిచినా...ఆ తర్వాత అబ్దుసత్తరోవ్, గ్రిషుక్, విదిత్ చేతుల్లో పరాజయం పాలు కావడంతో ప్రజ్ఞానంద వెనుకబడిపోయాడు. భారత నంబర్‌వన్ గుకేశ్ చివరి రోజు 9 రౌండ్లలో ఆరింటిలో ఓటమిపాలయ్యాడు. 18 ఏళ్ల ప్రజ్ఞానంద ఇటీవల జరిగిన ప్రపంచ కప్ చెస్ టోర్నీ ఫైనల్లో కార్ల్‌సన్ చేతిలో ఓడి రన్నరప్‌గా నిలిచాడు.

# గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్

- మార్గరెట్ కోర్ట్ 'ఆల్ టైమ్' రికార్డును సమం చేసిన సెర్బియా స్టార్
- నాలుగోసారి యూఎస్ ఓపెన్ టైటిల్ హస్తగతం
- ఫైనల్లో మూడో సీడ్ మెద్వెదెవ్‌పై విజయం
- రూ. 24 కోట్ల 90 లక్షల ప్రైజ్‌మనీ సొంతం
- మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌లోకి



న్యూయార్క్: 36 ఏళ్ల వయసు వచ్చినా తన ఆటను మరింత పదునెక్కిస్తూ సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్ ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నాడు. ఈ ఏడాది ఆడిన నాలుగు గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లోనూ ఫైనల్ చేరిన జొకోవిచ్ సీజన్‌లో చివరిదైన యూఎస్ ఓపెన్‌లో నాలుగోసారి చాంపియన్‌గా నిలిచాడు. భారత కాలమానం ప్రకారం ఆదివారం ఉదయం ఐదు గంటలకు ముగిసిన పురుషుల సింగిల్స్ విభాగం ఫైనల్లో రెండో సీడ్ జొకోవిచ్ 6-3, 7-6 (7/5), 6-3తో మూడో సీడ్ డానిల్ మెద్వెదెవ్ (రష్యా)పై గెలిచాడు. 3 గంటల 16 నిమిషాలపాటు జరిగిన ఈ పోరులో జొకోవిచ్ తన అనుభవాన్నంతా రంగరించి పోరాడి పైచేయి సాధించాడు. విజేత జొకోవిచ్‌కు 30 లక్షల డాలర్లు (రూ. 24 కోట్ల 90 లక్షలు), రన్నరప్ మెద్వెదెవ్‌కు 15 లక్షల డాలర్లు (రూ. 12 కోట్ల 45 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి. ఈ గెలుపుతో జొకోవిచ్ ఖాతాలో 24వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ చేరింది. అత్యధికంగా 24 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ప్లేయర్‌గా ఆస్ట్రేలియా క్రీడాకారిణి మార్గరెట్ కోర్ట్ (ఆస్ట్రేలియా) పేరిట ఉన్న రికార్డును జొకోవిచ్ సమం చేశాడు. అంతేకాకుండా ఏటీపీ ర్యాంకింగ్స్‌లో మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను అందుకున్నాడు.

కెరీర్‌లో 36వ గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న జొకోవిచ్‌కు తుది పోరులో మెద్వెదెవ్ నుంచి గట్టిపోటీనే ఎదురైంది. 30 లేదా 40 షాట్‌లతో కూడిన ర్యాలీలను చాలాసార్లు జొ



మెద్వెదెవ్

### ఫైనల్ గణాంకాలు

| జొకోవిచ్ | | మెద్వెదెవ్ |
|---|---|---|
| 4 | ఏస్‌లు | 6 |
| 6 | డబుల్ ఫాల్ట్‌లు | 6 |

మీ అందరి ముందు నిలబడి నేను 24 గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ గురించి మాట్లాడతానని ఏనాడూ ఊహించలేదు. ఇది నిజమవుతుందని కూడా అనుకోలేదు. కానీ గత రెండేళ్లలో కొత్త చరిత్ర సృష్టించే అవకాశం నా



## FOLLOW US ON SOCIAL MEDIA

Telegram | Whatsapp | Instagram | Youtube